మన సంస్కృతి ప్రపంచానికే తలమానికం



సాంస్కృతిక కార్యక్రమంలో భరతనాట్యం చేస్తున్న విద్యార్థులు

సుందరయ్య విజ్ఞానకేంద్రం: మనదేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే తలమానికమని శ్రీ కృష్ణ భక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు అనంత కృష్ణారావు అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శ్రీకృష్ణ భక్తి ఫౌండేషన్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో నిత్య గాన సంధ్య పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ నాటక నికేతన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరతనాట్యం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మనదేశంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగించడం వల్లే భక్తి భావం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి హరీశ్ కల్మాడి, సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పడితయా, కోశాధికారి అమృతేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



పాలమూరు బస్తీ కులగణన సర్వేలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కులగణన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కోరారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని పాలమూరు బస్తీలో జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి కులగణన సర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలు తమకు నచ్చిన విధంగానే సర్వేలోని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, ఇతరులు మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ బి-బ్లాక్ అధ్యక్షుడు అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ముషీరాబాద్ డిప్యూటీ ఐవోఎస్ స్వరూపారాణి

ముషీరాబాద్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఐవోఎస్ స్వరూపారాణి అన్నారు. శనివారం మ్యాజిక్ బస్సు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్వరూపారాణి మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తూ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నరేందర్ యాదవ్, స్కూల్ సెక్రటరీ రతన్, మ్యాజిక్ బస్సు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

24న పురాకృతి పదో వార్షికోత్సవం

చిక్కడపల్లి: పురాకృతి రంగస్థల కళావేదిక వార్షిక కార్యక్రమం ఈ నెల 24వ తేదీన చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో నిర్వహిస్తామని సంస్థ నిర్వాహకులు పుట్రేవు నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం చిక్కడపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది దశమ వార్షికోత్సవం పుట్రేవు రాధకృష్ణమూర్తి 93వ జయంతిని పురస్కరించుకుని ముచ్చటైన మూడు పౌరాణిక పద్య నాటకలు మణిరత్నాలు, పాదుకా పట్టాభిషేకం, కారే రాజులు, రాజ్యముల్ కలుగవే (భక్తపోతన), శ్రీ కృష్ణ రాయభారం నాటకాలు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ నటులు మల్లాది గోపాలకృష్ణ, కె.ఇందిరాదేవికి ఆత్మీయ సత్కారం, ఉప్పలపాటి సైదులు జీవన సాఫల్య పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు.

కార్తీక దీపోత్సవ పూజలు



దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ మహాత్మనగర్‌లోని అభయ అంజనేయస్వామి దేవాలయంలో శనివారం కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జి కనకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీని వెంటనే పునర్నిర్మించాలి



చేపల మార్కెట్‌లో కూలిన ప్రహరీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: ముషీరాబాద్ చేపల మార్కెట్‌లో కూలిన ప్రహరీని వెంటనే పునర్నిర్మించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. శనివారం చేపల మార్కెట్‌లో కూలిన ప్రహరీ విషయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఫిర్యాదు చేయడంతో జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీతో కలిసి మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్‌పైనే ఆధారపడిన మహిళల జీవనోపాధిని దెబ్బతీయకుండా సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, నాయకులు ప్రసాద్, పూస గోరఖ్‌నాథ్, బల్వంత్, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ట్విన్‌సిటీస్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కందూరి కృష్ణ

సుందరయ్య విజ్ఞానకేంద్రం: ట్విన్ సిటీస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వీఎస్‌టీ పార్కులో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్‌తోపాటు గుండె సంబంధిత వ్యాధులపై వైద్యులు అవగాహన కల్పించారు. అనంతరం ట్విన్ సిటీస్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కందూరి కృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, అందరూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. తమ క్లబ్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్.గోవింద్‌రావు, పి.నాగభూషణం, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేయాలి

ప్రొఫెసర్ డాక్టర్ డీపీ పద్మావతి



ప్రొఫెసర్ డీపీ పద్మావతిని సన్మానిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞానకేంద్రం: అధ్యాపకులు నిరంతరం అధ్యయనం చేసినప్పుడే విద్యార్థులకు సమగ్రమైన సమాచారాన్ని అందించగలుగుతారని ప్రొఫెసర్ డాక్టర్ డీపీ పద్మావతి అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలో ఐదు రోజులపాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పద్మావతి మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలన్నారు. నేటి పోటీ ప్రపంచంతో తట్టుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్య ప్రతినిధులు పద్మావతిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపాల్ ఇంద్రకంటి శంకర్, ప్రొఫెసర్ జయవెంకటేశ్వర, కామర్స్ విభాగం అధిపతి ఎల్ఎస్ కమల, కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసమానతలను తొలగించేందుకే సర్వే

రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



నిరంజన్‌ను కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సయ్యద్ మసూద్

ముషీరాబాద్: సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ ఇంటింటి సమగ్ర కుల గణన సర్వే సమాజంలో అసమానతలను తొలగించేందుకు దోహదపడుతుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. శనివారం భోలక్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్ ఆధ్వర్యంలో పలువురు నిరంజన్‌ను కలిసి సర్వే వివరాల సేకరణపై వస్తున్న అభ్యంతరాలను ఆయనకు వివరించారు. అనంతరం నిరంజన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించాలని కోరారు. అనంతరం నిరంజన్‌ను సయ్యద్ మసూద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖరీం, మహ్మద్ ఉహ్సాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం



పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న కవి వెంకటదాసు, గోపాలకృష్ణ, కవి రఘుశ్రీ, విజయలక్ష్మి, లలితావాణి

చిక్కడపల్లి: భావితరాలకు పురాణాలు, ఇతిహాసాలు తెలియజేయాలని ప్రముఖ కవి పెద్దూరు వెంకటదాసు అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శనివారం త్యాగరాయ గానసభలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కతిక సంస్థ సాహితీ జిగీష ఆధ్వర్యంలో పౌరాణిక క్విజ్ పోటీల్లో గెలుపొందిన బాలలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకటదాసు మాట్లాడుతూ బాలలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు, ఆధ్యాత్మికత కవి బండారుపల్లి రామచంద్రరావుకు ఉత్తమ ఉపాధ్యాపురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సినీ నిర్మాత దర్శకులు డాక్టర్ నిష్టల గోపాలకృష్ణ, ప్రముఖ కవి రఘుశ్రీ, పులిగడ్డ విజయలక్ష్మి, లలితావాణి తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి రాజ్యాంగంపై అవగాహన శిబిరాలు

కాచిగూడ: రాజ్యాంగంపై అన్నివర్గాల ప్రజలకు పూర్తి అవగాహన పెంపొందించడానికి ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధానాగేందర్ తెలిపారు. ఈ నెల 26న రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విశ్రాంత న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు, హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఈ శిబిరాలలో పాల్గొని రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. నవంబర్ 26న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులకు రాజ్యాంగంపై పూర్తి అవగాహన కల్పించాలని ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నాలాలో డీసిల్టింగ్ పనులు పూర్తి చేయాలి



పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, నేతలు, స్థానికులు

చిక్కడపల్లి: కచ్చా నాలాలో డీసిల్టింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి స్ట్రీట్ నంబర్ 2లో డీసిల్టింగ్ పనులను ఆమె పరిశీలించారు. నాలాలో చెత్త, చెదారం, మట్టి సమస్య పునరావృతం కాకుండా ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, బీజేపీ నేత దామోదర్, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్‌స్పెక్టర్ మహేశ్, స్థానిక కాలనీవాసులు కళ్యాణ్, లక్ష్మణ్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

సుల్తాన్ యాదగిరి



సమావేశంలో మాట్లాడుతున్న సుల్తాన్ యాదగిరి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్‌తోపాటు హెల్త్‌కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, గడ్డం రాజేష్, గంటా రామచందర్, జనార్దన్, వెంకటేశ్వర్లు, అన్వర్ పటేల్, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

జంగాగౌడ్‌కు పాన్ ఇండియన్ నేషనల్ అవార్డు ప్రదానం



జంగాగౌడ్‌ను పాన్ ఇండియన్ నేషనల్ అవార్డుతో సత్కరిస్తున్న కోదండరాం

సుందరయ్య విజ్ఞానకేంద్రం: ప్రముఖ సామాజిక వేత్త గడ్డమీది జంగాగౌడ్‌కు పాన్ ఇండియన్ సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో పాన్‌ఇండియా ఇంటర్నేషనల్ అవార్డును ఎమ్మెల్సీ కోదండరాం, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ ప్రదానం చేశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగా గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించినందుకుగాను తనను గుర్తించి ఈ అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల కృష్ణ, అవార్డు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అడ్డంకి రాజు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ బాలాజీనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఠా గోపాల్ స్థానికులకు హామీ ఇచ్చారు. కాలనీ రోడ్డు నిర్మాణం, చెట్ల కొమ్మల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు బాలాజీనగర్ అసోసియేషన్ ప్రతినిధులు మహావిష్ణు, గౌరీనాథ్ శాస్త్రి, బలరామ్, రాంమోహన్, నవీన్, కొండపల్లి మాధవ్, సాయిప్రసన్న, బబ్లూ సమర్పించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన జలమండలి అధికారులను ఆదేశించారు. శనివారం అడిక్‌మెట్ డివిజన్ సత్యానగర్‌లో రూ.5.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కలుషిత నీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సురేందర్, మాధవ్, రవియాదవ్, నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాం, ముచ్చకుర్తి ప్రభాకర్, ప్రసన్న, అనురాధ, ఎర్రం శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, రామస్వామి, అబ్బు, సత్యనారాయణ, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తాం



విద్యార్థులను అభినందిస్తున్న రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

అంబర్‌పేట: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రోత్సాహం అందిస్తామని అకాడమిక్ హైట్స్ కేంబ్రిడ్జ్ పాఠశాల రీజినల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం డీడీ కాలనీలోని పాఠశాల ఆవరణలో సైన్స్‌ఫేర్, దేశ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆస్‌కమ్ దేశ్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు పలు అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. మహనీయుల పోరాట స్ఫూర్తి, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పలు సన్నివేశాలను ప్రదర్శించి అబ్బురపరిచారు. కార్యక్రమానికి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రూపారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గణపతి కళ్యాణోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి సురేష్ గోపి



కోటి దీపోత్సవానికి హాజరైన కేంద్రమంత్రి సురేష్ గోపి

కవాడిగూడ: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం శనివారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాజీపేట శ్రీ సిద్ధి బుద్ధి గణపతి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోటి దీపోత్సవ ప్రాంగణంలో మూషిక వాహనంపై గణపతి ఉత్సవమూర్తుల ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా భక్తుల జయ జయ ధ్వానాలతో కార్తిక దీపోత్సవ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జొన్నవిత్తుల రామలింగేశ్వర్‌రావు ప్రవచనామృతం వినిపించగా, కుక్కే సుబ్రహ్మణమఠం పీఠాధిపతి శ్రీ విద్యాపసన్న తీర్థస్వామి అనుగ్రహభాషణం చేశారు.



కోటి దీపోత్సవానికి హాజరైన భక్తులు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



కవాడిగూడ: దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోయర్ ట్యాంక్‌బండ్ గోశాల వద్ద గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... 40 నుంచి 45 సంవత్సరాల మధ్య గల వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనాస్థలానికి వచ్చి చూడగా అతడు అప్పటికే మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపర్చారు. మృతదేహాన్ని గుర్తుపట్టిన వారు దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీమేయర్ జక్క వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ శ్రీసాయినగర్ కమ్యూనిటీహాల్లో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆస్పత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశారు. మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. ఆయుర్వేదం ద్వారా పంచకర్మ వైద్య పద్ధతుల గురించి తెలుసుకోవచ్చని, పలు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. డాక్టర్ కె.అంజిరెడ్డి, డివిజన్ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రచారి, హరిధర్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, విజయ్, మధుసూదన్, మోహన్‌రెడ్డి, రాజు, ఆసుపత్రి చైర్మన్ కృష్ణారెడ్డి కాలనీవాసులు వైద్యులు జయచందర్ తదితరులున్నారు.

మూసీ బాధితులకు అండగా బీజేపీ

కాచిగూడ: మూసీ సుందరీకరణ పేరుతో మూసీనది పరీవాహక ప్రాంత ప్రజలు తమ ఇళ్లను కోల్పోతామనే భయాందోళనలకు గురవుతున్నారని బీజేపీ నేత, మాజీమంత్రి సి.కృష్ణయాదవ్ అన్నారు. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బీజేపీ చేపట్టిన మూసీ పరీవాహక ప్రాంత బస్తీల్లో బస కార్యక్రమంలో భాగంగా శనివారంరాత్రి కృష్ణానగర్, అంబేడ్కర్‌నగర్, శాస్త్రీనగర్ బస్తీల్లో ఆయన పర్యటించారు. ప్రజలకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, భీంరాజ్, సుభాష్ పటేల్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానగర్‌లో పర్యటిస్తున్న కృష్ణయాదవ్